


### ఉద్యమ కారులకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే

**మొయినాబాద్ 28, ప్రభాతవార్త :** ఉద్యమకారులకు ఏ సమస్య వచ్చినా తెలంగాణ ప్రభుత్వం వారికి అండగా నిలబడుతుందని చేవేళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. వారం రోజుల క్రితం మొయినాబాద్ మండలంలోని కాశీంబౌలి గ్రామానికి చెందిన భైండ్ల శ్రీనివాస్ అనారోగ్యంతో మృత్తి చెందడం పట్ల ఎమ్మెల్యే యాదయ్య ప్రగాఢ సానుభూతిని బాధిత కుటుంబానికి తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమాల్లో చురుకుగా పాల్గోనేవాడని, గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయారని ఈ విషయం తెలియగానే చాల బాదేసిందని అన్నారు. ఆదివారం శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందశాసారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల కుటుంబాలకు టీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సినియర్ నాయకులు అనంతరెడ్డి, మండల టీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు గునుగూర్తి జేవంత్, మాజీ సర్పంచ్ రహూఫ్, మండల టీఆర్ఎస్ యువ నాయకులు పరమేష్, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తధితరులు పాల్గోన్నారు.

### పార్క్‌ను ప్రారంభించిన కౌన్సిలర్



**నాగారం ఆగస్టు28,ప్రభాతవార్త:** చిన్నారులు ఆహ్లాదాన్ని పోవుటకు ఉద్యానవనాలు ఉపయోగపడుతా యని కౌన్సిలర్ అన్నం రాజు లావణ్య శ్రీనివాస్ పేర్కొన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ. వార్డు వెంకట్ రెడ్డి నగర్ కాలనీలో చిన్న పిల్లలు ఆడుకోవడానికి చైర్మన్, వైస్ చైర్మన్‌తో స్థానిక కౌన్సిలర్ పార్కును ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డుల పార్కులను అభివృద్ధి చేయుటకు శాయశక్తుల కృషి చేస్తానని నాయకులు తెలిపారు. అనంతరం స్థానిక కౌన్సిలర్ అన్నం రాజు, లావణ్య శ్రీనివాస్ చిన్నారులకు చాక్లెట్టు పంపిణీ చేశారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు నాయకులకు కౌన్సి లర్‌కు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, శ్రీని వాస్, రాంచందర్, కృష్ణారావు, నవీన్ , కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వైకుంఠదామాల్లో వసతులు కరువు

## ఆచారాలతో గ్రామీణులకు తప్పని చిక్కులు

## కలెక్టర్లు స్పందించాలని ప్రజల వినతి



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యనాయక్

**మొయినాబాద్ ఆగస్టు 25, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సర్కార్ ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని గ్రామాల్లో సమాదులు కోసం ప్రత్యేకంగా వైకుంఠ దామాలు ఏర్పాటు చేసింది. కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ భూముల్లో అంత్య క్రియలు నిర్వహిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో కనీసం సమాదుల కోసం స్థలం లేక ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే.. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని పరిష్కార మార్గం కోసం తెలంగాణ రాష్ట్రం మొత్తం ప్రతి గ్రామంలో వైకుంఠ దామాలు ఏర్పాటు చేశారు. అయితే అసలు సమస్య ఇక్కడే ఉంది. ప్రభుత్వం గ్రామాల్లో అన్ని కూలాలకు కలిపి ఒకే దగ్గర వైకుంఠ దామాల్లో స్థలం కేటాయించి, ప్రతి ఒక్కరు ఏ కులము వారైనా శవాలను దహనం చేయాలని చెప్పింది. పట్టణాల్లో వైకుంఠ దామాల్లో అందరు శవాలను కాల్చాలనేది సాంప్రదాయం కొనసాగుతుంది. కాని గ్రామాల్లో ఒకొక్క కులం వారికి ఒక్కక సాంప్రదాయం ఉంది. అందరు ఒక ఆచారాన్ని కొనసాగించడంలేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిద్దాంతం అందరికి అనుకూలంగా లేక కొన్ని కూలాల వారికి కాల్చే సాంప్రదాయం, కొన్ని కులలాల వారు సమాధి చేసే సాంప్రదాయం ఉంది. సాధారణంగా గ్రామాల్లో ఉండే క్రైస్తవులు, ముస్లీంలు, సమాదులు చేస్తారు. హిందువులలో కూడ కొన్ని వర్గాల వారు బిసి, ఎస్సిలు ఎక్కువగా సమాదులే నిర్వహిసా్తరు. కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ భూమి అందుబాటులో లేక కొన్ని గ్రామాలను కలిపి ఒక వైకుంఠ దామము ఏర్పాటు చేశారు. ఈ సమస్యతో ప్రజలు సర్కారుకు సవాలు విసిరుతున్నారు, పక్క గ్రామాల్లో చనిపోతే మా గ్రామ పరిధిలే ఎలా సమాదిచేస్తారని, గ్రామాల్లో ప్రజలు తరుచుగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇంటి ముందు శవముంటే, ఊరిలో పెద్ద మనుషులతో పంచాయితి తప్పడంలేదు, పంచాయితి అధికారులు చెప్పినా, ప్రభుత్వ అధికారులు చెప్పినా, గ్రామాల్లో ప్రజలు మాత్రం అనాదిగా వస్తున్న మా ఆచారాలను కాలరాసేందుకు మీరేవరంటు విభేదిస్తున్నారు. ఏవరేమి చెప్పినా మేము శవాన్ని కాల్చేలేమంటు.. సర్కారు చెప్పినా.. ఏవరేమి చెప్పినా వైకుంఠ దామాలు ఉన్నపటికి మేము మాత్రం మా ఆచారాలనే కోనసాగిస్తామని తేగేసి చెప్పుతున్నారు. ఈ విషయం పట్ల ఎప్పటి కప్పుడు సమస్యలు తలేతుతున్నాయి. ఈ విషయం పట్ల స్థానికంగా ఉన్న రైవెన్యూ అధికారులు ఐచ్చితంగా వైకుంఠ దామాలలో దహనం చేయాలన్న ప్రభుత్వ నిబంధనలను తర్వత్ర ప్రజలు తోసిపుచ్చుతున్న మాట వాస్తవం. ఇలాంటి సమస్య వచ్చిన ప్రతి సారి ఇంటి ముందు శవము, ఊరి నడిబోడ్డున పంచాయితీ తప్పడంలేదు. ఏవరు మరణించినా కాల్చడమా ! లేదా పూడ్చడమా ! అనేది కుటుంబ సభ్యుల ఆచార వ్యవహరాల పై ఆధారపడి ఉంటుంది. కాని వైకుంఠ దామాలతో వారి ఆచారాన్ని హరిస్తే చూస్తు ఉరుకునే ప్రసక్తిలేదని నాయకులు, అధికారుల పై గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలతో ఎప్పడికప్పుడు స్దానిక అధికారులకు తలనోప్పిగా మారింది, అ నాదిగా వస్తున్న ఆచారాలను వైకుంట దామాల్లో దహనం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో మరణిస్తే ప్రభుత్వం వైకుంఠ దామాల్లో 4 పిల్లర్లతో స్లాబ్‌వేసి అందరు కాల్చలని చెప్పడం మా ఆచారాల పై ఇతరుల పెత్తనం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్న వైకుంఠ దామాల్లో కనీస వసతులు కరువయ్యాయి, మొయినాబాద్ మండలంలో గత కోన్ని రోజులుగా ఇలాంటి సమస్యలు చాలనే ఉన్నాయి, వైకుంఠ దామాలతో గ్రామంలో చనిపోతే వాగ్వాదాలు మాత్రం తప్పడంలేదు. ఈ సమస్య పై కలెక్టర్లు స్పందించి శాశ్వాతంగా పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యలకు ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారో లేదో వేచిచూడాల్సిందే.



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎఫ్‌సీ సహాయ మేనేజర్ వెంకటేశ్ం, అధ్యాపకులు,

## అణుశక్తి రంగంలో నైపుణ్యత ఉంటే ఉద్యోగావకాశాలు

### ఎన్ఎఫ్‌సీ సహాయ మేనేజర్ డాక్టర్ వెంకటేశం

**ఘట్‌కేసర్, ఆగష్టు 27, ప్రభాతవార్త:** అణుశక్తి రంగంలో నైపుణ్యత కల్గిన వారికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎన్ఎఫ్‌సీ సహాయ మేనేజర్ డాక్టర్ వెంకటేశ ం అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శనివారం 'అణుశక్తి రంగంలో వస్తున్న పోకడలు, నూతన ఇంజనీర్లకు ఉద్యోగ అవకాశాలు' అనే అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హజరై ప్రసంగించారు. విశ్వవిద్యాలయంలో రసాయన సాంకేతిక విభాగం ఆధ్వర్యంలో ఒక రోజు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అనుశక్తి రంగంలోని మార్పులు, ప్రాధాన్యతపై వివరించారు. ఎన్ఎఫ్‌సీ, డిఏఇలలో ఉన్న కెమికల్ ఇంజనీర్లకు ఉద్యోగ అవకాశాలను ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో రసాయన విభాగాధిపతి డాక్టర్ ఎం.ముకుందావాణీ, సదస్సు నిర్వహకురాలు పిఎల్‌విఎన్. సాయిచంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్ష

### 21 పరీక్షా కేంద్రాలు..91.72 శాతం హాజరు



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న రాచకొండ సీపీ మహేశ్‌భగవత్

**ఘట్‌కేసర్, ఆగష్టు 28, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో ఆదివారం పోలీస్ కానిస్టేబుల్ ప్రాథమిక పరీక్షా ప్రశాంతంగా జరిగింది. ఆయా గ్రామాల్లోని 11 ఇంజనీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన 21 కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షను నిర్వహించారు. మొత్తం 14,971 మంది అభ్యర్థులకు గాను 13,732 మంది హాజరు కాగా 1,239 మంది గైర్హాజరయ్యారు. గట్టి పోలీస్ బందోబస్తు మధ్య కేంద్రాల్లో అభ్యర్థులను క్షుణ్ణంగా పరిక్షించి లోపలికి అనుమతించారు. వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయం, అవుషాపూర్‌లోని అరోరా కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేం ద్రాలను రాచకొండ కమీషనర్ మహేశ్‌భగవత్ సందర్శించి ఘ ట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ చంద్రబాబును అడిగి వివరాలు తెలుసుకున్నారు. కొండాపూర్‌లోని సంస్కృతి ఇం జనీరింగ్, పాలిటెక్నిక్ విద్యాసంస్థలో 4 కేంద్రాలు, అవుషాపూర్‌లోని విజ్ఞానభారతీ కళాశాలలో 4 కేంద్రాలు ఏర్పాటు చేయగా అత్యధికంగా విబిఐటిలో 2,737 మంది పరీక్షకు హాజరు కాగా చౌదరిగూడలోని ప్రిన్స్‌టన్ కళాశాలలో అత ్యల్పంగా 641 బంది హాజరు అయ్యారు. అత్యధికంగా యంనంపేట్‌లోని శ్రీనిధి కళాశాలలో 92.78 శాతం మంది అభ్యర్థులు హాజరు కాగా అత్యల్పంగా కొండాపూర్ విజ్ఞాన్ మహిళా కళాశాలలో 89.02 శాతం హాజరయ్యారు. ఉదయం 9 గంటల నుంచి పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులు రాకతో రద్దీ ఏర్పడగా మాస్కుల కోసం సమీపంలోని దుకాణాలకు ఉరుకులు పరుగులు పెట్టారు.

### వికారాబాద్‌లో..



పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తును పరిశీలిస్తున్న ఎస్పీ ఎన్.కోటిరెడ్డి

**వికారాబాద్, ఆగష్టు 28, ప్రభాతవార్త :** పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్ష ఆదివారం జిల్లాలో ప్రశాతంగా ముగిసింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు రాత పరీక్ష కొనసాగింది. అభ్యర్థులు సైతం పరీక్ష కేంద్రాలకు ముందుగానే చేరుకుని పరీక్ష రాశారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 61 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, 17,073 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 16,227 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండటంతో గట్టి పోలీస్ బందోబస్తు ను పోలీసు శాఖ వారు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షించారు.

# రాష్ట్ర ప్రభుత్వం చొరవతో వేలాది మందికి ఉద్యోగాలు

### రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్



ఉద్యోగం పొందిన వారికి పత్రాలను అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ ఆగస్టు28,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చొరవతో తెలంగాణలో ఏటా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో చేపట్టిన జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో కలిసి మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలు గౌరవంతో జీవించాలని ఆశయంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుకు సాగుతున్నారని గతంలో ఎన్నడూ లేని విధంగా ఏటా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. ఆదివారం చేపట్టిన జాబ్ మేళా కారణంగా 7000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని వివరించారు. ఇంటర్వ్యూలతో ఎన్నికైన పలువురికి ఆయన ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షిప్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ చైర్మన్ బాలరాజు యాదవ్, సెట్విన్ ఎండి వేణుగోపాల్, మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, ఎంపిపి జయమ్మ శ్రీనివాస్, జడ్పిటిసి నీరటి తన్వి రాజు, వైస్ ఎంపిపి నీలం మోహన్ నాయక్, కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దండు ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# రాళ్లు కొట్టేటోళ్ల కడుపు కొట్టారు

### సప్లయర్ నెత్తిన రూ.62 లక్షల కుచ్చుటోపి



విద్యుత్ సబ్ స్టేషన్‌కు గ్రానైట్,కంకర,ఇసుక సప్లై చేసిన దృశ్యం

**నందిగామ ఆగస్టు28,ప్రభాతవార్త :** వారంతా రోజు చెమటోడ్చి రాళ్లు కొట్టి నాలుగు రాళ్లు సంపాదించి కుటుంబాన్ని పోషించుకునే వాళ్లు గృహ నిర్మాణాలకు, పరిశ్రమల నిర్మాణాలకు విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాలకు మాల్ మేటిరియల్ గ్రానైట్, ఇసుక, కంకర, డస్ట్ వంటివి సప్లై చేసి ఒక్కో రూపాయి జమ చేసి కూడబెట్టుకుంటారు. ఇదే తరహాలో వెంకమ్మగూడెంకు చెందిన వడ్డే శ్రీను, మరికొందరూ పార్టీనర్లు చేగూరు శివారులో నూతనంగా నిర్మిస్తున్న 220/132/33కవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు సుమారు 62 లక్షల విలువ చేసే మాల్ మేటిరియల్ సప్ల చేశారు. గురుప్రీత్ కంపెనీ లిమిటెడ్ బుచ్చిబాబు ఆధీనంలో పని చేస్తున్న సబ్‌కాంట్రాక్టర్ శ్రీధర్ సూచనల మేరకు వస్తుమేటిరియల్ సప్లయి చేశారని, ఎడాది గడిచిన ఇప్పుడు, అప్పుడు అంటూ బుక్కోయిస్తూన్నాడని గోడు వెల్లబోసుకుంటున్నారు. ఇసుక, డస్ట్, కంకర, ఇటుక ఇచ్చిన వారంత సూటి పోటి మాటలతో ఇబ్బందులకు గురుచేస్తున్నారని ఇక మాకు చావే శరణ్యమంటూ కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ సంఘటన విషయంపై న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించామన్నారు. బాధితుడు వడ్డే శ్రీను, మరికొందరి ఫిర్యాదు మేరకు కేసును వేగవంతం చేసినట్లు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య తెలిపారు.



మెమోంటోలను అందజేస్తున్న సిఐ సుధీర్‌కుమార్

## చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత అవసరం

### పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్

**శామీర్‌పేట, ఆగస్టు 28, ప్రభాతవార్త**

చదువుతో పాటు క్రీడలకు కూడ సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్ స్పోర్ట్సు స్కూల్‌లో క్రీడాకారుల అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న క్రీడాకారులు పాఠశాలకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని అన్నారు. జాతీయ స్థాయిలోనూ ఉత్తమ క్రీడకారులుగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రశేఖర్, జాతీయ క్రీడాకారిణి నందిని, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభుదాస్‌గౌడ్, జిల్లా కోశాధికారి ఆర్గనైజర్ కూరపాటి రాజశేఖర్, రంగారెడ్డి జిల్లా కోచ్ సాయిరెడ్డి పాల్గొన్నారు.

# పులి సంచారంపై ఆరా తీస్తున్న అధికారులు

### భయం వద్దు.. అప్రమత్తంగా ఉండాలి: ఎంపీపీ

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 28, ప్రభాత వార్త:** ఘట్‌కేసర్ మండలంలోని అవుశాపూర్ గ్రామ శివారులో చిరుత పులి సంచారం కలకలం రేపింది. మండలంలోని అవుశాపూర్ గ్రామ శివారు ప్రాంతం కేపాల్, వేణుగోపాల్ నగర్ కాలనీలో ఈ నెల 26 వ తేది అర్థరాత్రి సమయంలో పులి పరుగెడుతున్న దృశ్యాలు స్థానికంగా ఉన్న సీసీ కెమెరా పుటేజీల్లో కనిపించింది. చాలా దూరం నుండి చిరుత పులి సంచారం చేసినట్లు సీసీ కెమెరాల్లో నమోదు కాగా పులియా కాదా అనేది స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. చిరుత పులి సంచారిస్తుందని స్థానికులు తెలిపినప్పటికిని బలమైన ఆధారాలు లభ్యం కాలేదు. కాగా శుక్రవారం రాత్రి సంచరించినట్లు చెబుతున్న పులి జాడ రెండు రోజులుగా మరెక్కడ లభ్యం కాలేదని గ్రామస్తులు తెలిపారు. పులి సంచారం విషయమై తెలుసుకున్న అటవీశాఖ అధికారులు ఆదివారం అవుశాపూర్‌లోని వేణుగోపాల్ నగర్ కాలనీని సందర్శించారు. అక్కడక్కడ మట్టిలో గల పులి గుర్తులను పరిశీలించినట్లు ఫారెస్టు అధికారి తెలిపారు. పులి పాదముద్రల కాదాయని అటవీశాఖ అధికారులు స్పష్టం చేయలేదు. పులి సంచారించినట్లు కెమెరాలో కనిపించిన దృశ్యాలను పరిశీస్తున్నామని అటవీశాఖ అధికారి పేర్కొన్నారు. కాగా సంఘటన స్థలాన్ని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి సందర్శించి స్థానికులతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. పులి సంచారంపై భయం వద్దని ఆప్రమత్తంగా ఉండాలని స్థానికులను కోరారు. కొందరు వ్యక్తులు పులిని చూసినట్లు చెబుతున్నారని అన్నారు. పులి సంచారంపై ఎదైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలుపాలని రాత్రి వేళ బయటకు రావద్దని సూచించారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన వారిలో సర్పంచ్ వై. కావేరి, బీజేపీ నాయకులు వై. మశ్చేందర్ రెడ్డి, బస్వరాజ్ గౌడ్‌లున్నారు.



కేపాల్ వేణుగోపాల్ నగర్ కాలనీలో పులి సంచారించినట్లు చెబుతున్న స్థలాన్ని పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు



పులి సంచరించిన స్థలాన్ని సందర్శించి స్థానికులతో మాట్లాడుతున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి తదితరులు

# ఘనంగా రామేశ్వల మైసమ్మ బోనాలు



అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే, తదితరులు

**తలకొండపల్లి ఆగస్టు28,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల వెల్జాల్, మిడ్జిల్ ప్రధాన రహదారి సమీపంలో గల రామేశ్వల మైసమ్మ అమ్మవారి బోనాల కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు వెల్జాల్ వెంకటాపూర్, మాదాయపల్లి, అంతారం , చౌదర్‌పలల్లి గ్రామాలతో పాటు సమీప మండలాల జగబోయిన్‌పల్లి , వేముల గ్రామాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలను అలంకరించుకోని కాలి నడకతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిలుగా కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్, బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి హాజరయ్యారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారిని నిర్వాహకులు ఆలయ మర్యాదలు శాలువాలు, పూల మాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్ ఆలయాల అభివృద్ధి నిర్మాణాలకు పెద్దపీట వేశారన్నారు. మైసమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆలయ వద్ద భక్తులకు ఇబ్బందులకు కలగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్, సింగల్ విండో వైస్ చైర్మన్ కూన రవి కుమార్, ఎంపిటిసి అంబాజీ, ఉప సర్పంచ్, అజీజ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాసమూర్తి, సర్పంచ్‌లు, హైమావతి, రామస్వామి, రమేష్ యాదవ్, చంద్రయ్య, అల్వాల్ రెడ్డి, నాయకులు విష్ణువర్ధన్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బాల కిష్టయ్య, శ్రీరాములు, సుదర్శన్, రాఘవేందర్, శేఖర్, రాజు, తదితరులు ఉన్నారు.



ఓటర్ లీస్టులో ఆధార్ నంబర్‌ను నమోదును ప్రారంభిస్తున్న సర్పంచ్

## ఓటరు లీస్టులో ఆధార్ నంబర్ అనుసంధానం చేయాలి
### నందిగామ సర్పంచ్ వెంకట్ రెడ్డి

**నందిగామ ఆగస్టు28,ప్రభాతవార్త :** ఓటరు లీస్టులో ఆధార్ నంబర్‌ను తప్పనిసరిగ్గా అనుసంధానం చేసుకోవాలని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన నందిగామ గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఓటర్ల లీస్టులో ఆధార్ నంబర్‌ను అనుసంధానం చేస్తే కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డుతో వచ్చి ఓటర్ లీస్టులో ఆధార్ నంబర్‌ను రాయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఈశ్వర్ యాదవ్, నాయకు నెరేళ్ల బాల్ రెడ్డి, రాంబాబు, తుప్పుడు నర్సింలు, మల్లేష్, జాంగారి రాములు పాల్గొన్నారు.

## నాటి అమరుల త్యాగఫలితమే నేటి ఉచిత విద్యుత్ : సీపీఎం



బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమంలో అమరుల వర్ధంతి వేడుకలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీపీఎం నాయకులు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 28, ప్రభాత వార్త:** నాటి విద్యుత్ అమరుల రక్తతర్పణమే నేటి ఉచిత విద్యుత్ అందడానికి కారణమని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు చింతల యాదయ్య అన్నారు. పోచారం మున్సిపాల్టి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో ఆదివారం నాటి విద్యుత్ ఉద్యమంలో అమరుల వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, రామస్వామిల చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు హయంలో చేపట్టిన విద్యుత్ సంస్కరణలను నిరసిస్తూ 22 సంవత్సరాల క్రితం చేపట్టిన విద్యుత్ ఉద్యమం సందర్భంగా బషీర్ బాగ్‌లో జరిగిన సంఘటనలో పోలీస్ తుటాలకు బలైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలు ప్రజల ఆకాంక్షాల మేరకు ఉద్యమించి ఆసులుబాసినట్లు తెలిపారు. నాటి ఉద్యమంలో అమరుల పోరాట ఫలితమే నేడు రైతాంగానికి ఉచిత విద్యుత్ అందడానికి కారణమైందని అన్నారు. విద్యుత్ ఉద్యమంలో అమరులైన నాయకుల స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించాలని సీపీఎం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎన్. సబిత, సభ్యులు జి. నాగమణి, అరుణ కుమారి, సాయి, నవీన్, కమాలకర్, సంధ్యాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సఖి కేంద్రంలో తమకు అనుకూలమైన వారిని నియామించుకోవడం తగదు
### -ఎల్‌ఎచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సూర్యనాయక్

**బొంరాస్‌పేట్,ఆగస్టు28,ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న సఖి కేంద్రంలో సీఏ అనితరెడ్డి తమకు అనుకూలమైన వారిని ఉద్యోగ నియామకం చేస్తున్నట్లు ఎల్‌ఎచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సూర్య నాయక్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సఖి కేంద్రంలో ఉన్న ఖాళీలను జిల్లా అధికారులు తమకు అనుకూలంగా ఉన్న వారిని చేర్చుకుంటున్నారని అన్నారు. జిల్లాలో ఉన్న మూడు మహిళా న్యాయవాదుల ఉద్యోగాలు ఉండగా సఖి కేంద్రంలో లీగల్ కౌన్సిలర్‌గా మహిళలు దరఖాస్తు చేసుకున్న వారికి ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వకుండా తనతోపాటుగా ఇంతకుముందు అక్కడే పనిచేసిన వ్యక్తిని న్యాయవాదిగా నియామించుకోవడం జరిగిందని అయన తెలిపారు. అమ్మాయిలకు పురుషులు కౌన్సిలింగ్ ఇవ్వడం ఏమిటని అయన ప్రశ్నించారు. సఖి కేంద్రంను సందర్శించినప్పుడు 24గంటలు పనిచేయాల్సిన సఖికేంద్రం ఉదయం 10 గంటల తర్వత సంప్రదించాలంటూ అక్కడ చెప్పడం జరిగిందన్నారు. వికారాబాద్ జిల్లా సంక్షేమశాఖ అధికారి ప్రేక్షకపాత్ర వహించడం వలన మహిళ బాధితులకు ఇలాంటి సమస్య ఏర్పాడిందని అన్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి మహిళల సమస్యను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాసంఘాలు, దళిత సంఘాల అధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ



బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి

**మర్పల్లి ఆగస్ట్ 28 ప్రభాతవార్త :** మర్పల్లి మండల్ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు ప్రభాకర్ గుప్తా తల్లి ప్రమీలదేవి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిగా ఆదివారం నాడు ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొండల్ రెడ్డి వారింటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బిల్‌కల్ గ్రామంలో ఎంపీటీసీ భర్త నర్సింలు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పోంది ఇంటికి రాగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన సి. విట్టల్ కుమాడు రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు లలితరమేష్ మార్కెట్ కమిటి ఉపాధ్యక్షుడు రామేశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పథకం 924 పింఛన్లు మంజూరు
**ఘట్‌కేసర్, ఆగష్టు 28, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలానికి ఆసరా పథకం కింద 924 కొత్త ఫింఛన్లు మంజూరు అయ్యాయని ఎంపిడిఓ వై. అరుణ తెలిపారు. ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు కార్డులను కూడా జారీ చేసిందని గ్రామాల వారిగా పంపిణీ చేస్తామని ఆమె చెప్పారు. మండలంలోని 11 గ్రామపంచాయతీల పరిధిలో మొత్తం 924 కొత్త ఫింఛన్లు విడుదల చేశారని చెప్పారు. 57 సంవత్సరాలు కల్గిన వృద్దులకు సంబంధించి 533 మందికి, గతంలో ధరఖాస్తు చేసుకున్న 65 సంవత్సరాల వృద్దులకు 68 మంది, వితంతువులకు 227, దివ్యాంగులకు 68, గీతకార్మికులకు 12, ఒంటరి మహిళలకు 8, బోధకాలు 7, చేనేత కార్మికునికి ఒకరి చొప్పున ప్రభుత్వం ఆసరా ఫింఛన్లను కేటాయించిందని ఆమె పేర్కొన్నారు. పాత లబ్దిదారులకు కార్డులు ఉండవని కొత్త పింఛన్‌దారులకు మాత్రమే కార్డులు వచ్చాయని ఎంపిడిఓ తెలిపారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు
- నందిగామ శాంతి కమిటీలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య



నందిగామలో పిస్ కమిటీలో మాట్లాడుతున్న సర్కిల్ ఇన్స్ పెక్టర్ రామయ్య

**నందిగామ ఆగస్టు28,ప్రభాతవార్త :** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 31వ తేది నుండి జరుపుకునే గణేష్ నవరాత్రి వేడుకలను పోలీసుల సలహాలు, సూచనలు పాటిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని నందిగామ సర్కిల్ ఇన్స్ పెక్టర్ రామయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన నందిగామ గ్రామపంచాయతీ ఆవరణలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వినాయక మండపాల యాజమానులు, ఆర్గనైజర్లు, యువజన సంఘాల నిర్వహకులు ,ప్రజాప్రతినిధులతో కలిసి శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్ పెక్టర్ మాట్లాడుతూ.. గణేష్ మండపాలను ప్రతిష్టించే నిర్వహకులు రాకపోకలకు ఇబ్బంది కల్గించకుండా పెట్టుకోవాలన్నారు. మండపాల వద్ద నల్గురు వాలీంటర్లను పెట్టుకోవాలని, డిజే సౌండ్ పెట్టడానికి అనుమతి లేదన్నారు. వినాయకుల పేరుతో బలవంతంగా చందాలు వసూల్ చేసి ఇబ్బంద్దు కల్గిస్తే ఊరుకునే ప్రసక్తే.. లేదన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో చివర పదకొండవ దినంన తప్పని సరిగ్గా వినాయకులను నిమజ్జనం చేయాలన్నారు. సుప్రీం కోర్డు వారి ఆదేశాల మేరకు రాత్రి 10గంటల నుండి ఉదయం 6గంటల మధ్యన సౌండ్ సిస్టమ్ ఉపయోగించరాదన్నారు. వేడుకలను ప్రశాంతంగా నిర్వహించడంలో స్థానిక పెద్దలు, శాంతి కమిటీ సభ్యులు ,స్వచ్ఛంద సేవకులు, యువజన సంఘాల వారు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ శాంతి కమిటీలో నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి, సర్పంచ్‌లు ఎనుగొండ, రమేష్ గౌడ్, జేకే నర్సింలు, నాయకులు బుయ్యని వీరేందర్ గౌడ్, రంగాపూర్ చంద్రశేఖర్, కాట్న శ్రీశైలం, ఎండి బేగ్, తుప్పుడు నర్సింలు, రాంబాబు, జాంగారి రాములు, ఆయా గ్రామాల నుండి వచ్చిన ఉత్సవ కమిటీ సభ్యులు యువజన సంఘాల సభ్యులు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిటీహాలును ప్రారంభిస్తున్న సర్పంచ్ రమాదేవి, ఉపసర్పంచ్ మహేందర్‌గౌడ్

## కాలనీల అభివృద్ధికి దాతలు సహకరించాలి: సర్పంచ్

**ఘట్‌కేసర్, ఆగష్టు 28, ప్రభాతవార్త:** పంచాయతీ పరిధిలోని కాలనీల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, దాతల సహకారంతో కృషి చేస్తున్నామని చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ యాదాద్రినగర్‌కాలనీలో ఆదివారం ఆమె కమ్యూనిటీహాలును ప్రారంభించారు. కాలనీలోని రోడ్డు నెంబర్-2 లోని పార్కు స్థలంలో గ్రామ ఉప సర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో రూ. 2.50 లక్షల వ్యయంతో నూతనంగా సామాజిక భవనం నిర్మించారు. ఈసందర్భంగా యాదాద్రినగర్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సర్పంచ్‌తో పాటు దాత మహేందర్‌గౌడ్, వార్డుసభ్యురాలు బండ్లగూడెం వాణీగౌడ్‌లను శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నాని ఉపసర్పంచ్ మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కుర్ర వేగానంద్‌గౌడ్, కాలనీ అధ్యక్షులు కె. శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బి. మధుకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కె. వెంకటనర్సింహ్మారెడ్డి, కోశాధికారి పి. యాదగిరి, సహాయ కార్యదర్శి సత్యం పాల్గొన్నారు.

## మండల్ సిఫారసులను అమలు చేస్తేనే అంబేద్కర్‌కు నిజమైన నివాళి



అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 28, ప్రభాతవార్త:** మండల్ కమీషన్‌లోని 40 సిఫారసులను అమలు చేసినపుడే అంబేద్కర్‌కు, బిందేశ్వరీ ప్రసాద్ మండల్‌యాదవ్‌కు నిజమైన నివాళి అని మేడ్చల్ జిల్లా పిబిఐ సమన్వయకర్త ఎం. అరుణ్‌కుమార్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 72వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. ఘట్‌కేసర్ అంబేద్కర్ నగర్‌లోని ఆదర్శ యూత్ అధ్యక్షులు కడుపొల్ల సుధాకర్, ఉపాధ్యక్షులు ఈ. జగదీష్‌లు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రాజ్యాంగ పీఠికపై అరుణ్‌కుమార్ యూత్, పిబిఐ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఆగష్టు 25న బిందేశ్వరిప్రసాద్ మండల్‌యాదవ్ (బీపీ మండల్) 104 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. సమానత్వం అనేది సమాన వ్యక్తుల మధ్య మాత్రమే, అసమానతను సమానంగా ఉంచడం అంటే అసమానతలకు స్థిరత్వాన్ని అందించడం అని బిపి మండల్ మాటలను జి. అంజనేయులు సూక్తిగా తెలియ జేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, ప్రధాన కార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, నాయకులు నర్సింహ్మా, బాలయ్య, నర్సింగ్‌రావు, శ్రీరాములు, చందు, గణేశ్, నారాయణ, జంగయ్య, మల్లేశం, నవీన్, మల్లేశ్, మురళీ, శ్రీరామ్, ప్రవీణ్, సచిన్, విష్ణు, కేతన్‌లు పాల్గొన్నారు.

## బైరాన్‌పల్లి వీరయోధులకు బిజెపి నేతల నివాళి



అమరయోధులకు నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 28, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం రజాకార్ల ఆగడాలను ఎదురొడ్డి నిలిచిన వీరబైరాన్‌పల్లిలో అమరయోధులకు బిజెపి నాయకులు నివాళులు అర్పించారు. సిద్దిపేట జిల్లా దూళిమిట్ట మండలం వీరబైరాన్‌పల్లిలో మాజీ ఎంపీ రాపోలు ఆనందభాస్కర్ ఆధ్వర్యంలో రజాకార్ల చేతిలో 74 ఏళ్ల క్రితం వీరమరణం పొందిన 118 మంది యోధుల ఆత్మలకు శాంతి కలగాలని హోమం జరిపారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ మండలం నుంచి పలువురు బిజెపి నాయకులు అక్కడికి వెళ్లి అమరయోధులకు స్థూపం వద్ద నివాళులు అర్పించారు. 1948 ఆగష్టు 27న బైరాన్‌పల్లి ఘటన జరిగిన అనంతరం అప్పటి ఉపప్రధాని సర్దార్ వల్లబాయ్ పటేల్ చేపట్టిన సైనిక చర్యతో నిజాం ప్రభువు పాలన అంతమై సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రానికి నిజాం నుంచి విమోచనం కల్గిందని వారు పేర్కొన్నారు. బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, గుండ్ల అంజనేయులుగౌడ్, మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షులు-కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎదుగని శ్రీరాములు, రాజారమేశ్‌లు పాల్గొన్నారు.

## నేడు గణేష్ ఉత్సవ సమన్వయ సమావేశం
### ఎస్సై వెంకటేశ్వర్లు

**కొందుర్గు, ఆగష్టు 28, (ప్రభాతవార్త) :** రాబోయే వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఉదయం 10.30గంటలకు కొందుర్గు పోలీస్‌స్టేషన్ ఆవరణలో అన్ని మతాల పెద్ద మనుషులు, కుల పెద్దలు, ప్రజాసంఘాలతో గణేస్ ఉత్సవ ప్రత్యేక సమన్వయ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హాజరు కావాలని కోరారు.



బోనాలతో అమ్మవారి చుట్టు తిరుగుతున్న మహిళలు

## రాయన్నగూడలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**శంషాబాద్ ఆగస్టు28,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలంలోని రాయన్న గూడ గ్రామంలో ఆదివారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రాంతంలోని అన్ని ఊర్లలో ఆషాడం శ్రావణంలో బోనాల నిర్వహించగా శంషాబాద్ మండలంలోని రాయన్నగూడ ,కాచారం కెవి దొడ్డి ప్రాంతాల్లో మాత్రం ఆదివారం బోనాల వేడుకలు నిర్వహించారు. మహిళలు తలపై బోనాలను ఎత్తుకొని డప్పు చప్పులకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ మల్లన్నకు బోనాలను సమర్పించారు. సర్వేనెంబర్ 12లోని దేవాలయం వద్ద గ్రామస్తులు అందరూ సామూహిక బోనాలను సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాచారం గ్రామ సర్పంచ్ రామ్ గోపాల్, మాజీ సర్పంచ్ దర్గా సత్తయ్య, స్థానిక ప్రముఖులు పొగాకు రామకృష్ణ, పొగాకు రాజ్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పలువురు మహిళలకు పూనకం రావడంతో వారు నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ అమ్మవారి ఆలయం చుట్టు ప్రదక్షిణలు నిర్వహించారు.

## సీపీఐ మహాసభలు

**మేడ్చల్, ఆగస్టు 28. ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటానికి సీపీఐఎప్పుడు ముందుంటుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి అన్నారు. సీపీఐ మేడ్చల్ 3వ మహాసభలు ఆదివారం మేడ్చల్ మండల సీపీఐ కార్యదర్శి శశిధర్‌రెడ్డి అధ్యక్షతన పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ధరల పెంపుతో పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించాడు. ముఖ్యంగా గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలు, పెరిగిన బస్సు చార్జీల సమస్యతో పాటు డబుల్‌బెడ్ రూం ఇండ్లు, ఇండ్ల స్థలాల పంపిణీ, ధరణి తదితర సమస్యలపై పోరాటం సాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి, శామీర్‌పేట మండల కార్యదర్శి వెంకటాచారీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతన మండల కమిటి ఏర్పాటు సీపీఐ మహాసభల సందర్భంగా మేడ్చల్ మండల పార్టీ నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ కమిటి కార్యదర్శింగా ఎన్ శశిధర్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా ఎల్లేష్, అశోక్, కమిటి సభ్యులుగా రాజయ్య, జనార్ధన్‌రెడ్డి, యాదగిరి, గోపాల్, అంజనేయులు, పూర్ణచందర్, సాయిలును ఎన్నుకున్నారు.

## షాద్‌నగర్‌లో ప్రశాంతంగా ప్రిలిమినరీ పరీక్షలు

- మూడు పరీక్ష కేంద్రాల్లో 128 మంది అభ్యర్థులు
-128 మంది గైర్హాజర్



పరీక్షలు రాసిన అనంతరం బయటకు వస్తున్న విద్యార్థులు

**షాద్‌నగర్, ఆగస్టు 28, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఆదివారం షాద్‌నగర్ పట్టణంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పట్టణంలోని సత్యసాయి హైస్కూల్, శ్రీచైతన్య, ఎస్వీపీ డిగ్రీ కళాశాలలో పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలు సజావుగా జరిగాయి. మూడు పరీక్ష కేంద్రాలలో 1128 మంది విద్యార్థులకు పరీక్షలు కేటాయించగా 128 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. సత్యసాయి హైస్కూల్లో 264 మందికి గాను 30 మంది గైర్హాజరై 234 మంది పరీక్షలు రాశారు. అదేవిధంగా శ్రీచైతనన కళాలలో 360 మందికి గాను 38 మంది విద్యార్థులు గైర్హాజరై 322 మంది హాజరయ్యారు. మరో పరీక్ష కేంద్రంలో 504 మందికి గాను 60 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 444 మంది పరీక్షలు రాశారు. మూడు పరీక్ష కేంద్రాల్లో కానిస్టేబుల్ పరీక్ష సజావుగా జరిగినట్లు అధికారులు తెలిపారు.

## మట్టి వినాయకున్ని పూజిద్దాం.. పర్యావరణాన్ని సంరక్షించుకుందాం

**కడ్తాల్, ఆగస్టు 28, ప్రభాతవార్త,** పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాద్యత మన అందరిపై ఉందన్ని పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేష్‌గుప్త అన్నారు. సోమవారం కడ్తాల్ పట్టణంలో గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మట్టి వినాయకుల పంపిణీ కాక్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్, కడ్తాల్ జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్‌లు మట్టి వినాయకులను పంపిణీ చెయనునట్లు వారు తెలిపారు.

## కొందుర్గులో మట్టివినాయకుల పంపిణీ

**కొందుర్గు, ఆగస్టు 28, (ప్రభాతవార్త) :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను మాత్రమే ప్రతిష్టించి పూజించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పటేల్ రాజేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జీఎం పటేల్ ఫిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆనంతరం తాండూరుకు చెందిన బ్రహ్మకుమారి ప్రముఖ్ దంపతులు బంటారం జ్యోతి ప్రవీణ్‌లు మండల ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఫిల్లింగ్ స్టేషన్ మేనేజజర్ వీర్ బ్రదప్ప, వార్డు సభ్యులు గోపాల్, నాయకులు ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న దృశ్యం



బాధితులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ

## ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం

**తలకొండపల్లి ఆగస్టు28,ప్రభాతవార్త :** ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తాంగా సిఎం సహాయనిధి పథకం మారిందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తలకొండపల్లి మండల పరిధిలోని చౌదరిపల్లి గ్రామానికి చెందిన కె. అలివేలమ్మకి మంజూరైన 60వేల సిఎం సహాయనిధి చెక్కును బాధితులక ఎమ్మెల్సీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, రమేష్‌లు ఉన్నారు.

**చుక్కాపూర్ గ్రామంలో :** మండలంలోని చుక్కాపూర్ గ్రామపంచాయతి పరిధిలోని యెడవెలికి చెందిన తౌటి సావిత్రి, రవిలకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 32వేల రూపాయల సిఎం సహాయనిధి చెక్కును ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం బాధిత ఇంటికి వెళ్లి అందజేశారు. పాక్స్ డైరెక్టర్ మామిల్లపల్లి వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్, వార్డు మెంబర్ భీష్మచారి, రంగారెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ పరీక్ష రాయడానికి వచ్చిన అభ్యర్థులకు అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న కోహీర్ శీనన్న యువసేన సభ్యులు

**పెద్దేముల్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** అన్ని దానాలలో అన్నదానం మహ దానమని, సామాజిక సేవలో కోహీర్ శీనన్న అభినందనీయుడని వివిధ ప్రాంతాల నుంచి కానిస్టెబుల్ ప్రాథమిక పరీక్ష రాయడానికి వచ్చిన అభ్యర్థులు అన్నారు. తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి సహకారంతో ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో మండల టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు కోహీర్ శ్రీనివాస్ అధ్వర్యంలో కోహీర్ శీనన్న యువసేన సభ్యులు పరిక్ష కేంద్రం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కానిస్టేబుల్ పరిక్ష రాసి వచ్చిన అభ్యర్థులకు శీనన్న యువసేన సభ్యులు స్వాగతం పలికి భోజనం చేసి వెళ్ళాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజిక సేవలో కోహీర్ శీనన్న ముందు వరుసలో ఉన్నాడని అన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చిన తనవంతు సహాయం చేయడంలో కోహీర్ శీనన్న ఉదారతను చాటుకున్నారని అన్నారు. కోహీర్ శీనన్నను ఆదర్శంగా తీసుకొని మరికొందరు సమాజసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉచితంగా భోజన వసతి కల్పించడం పట్ల అభ్యర్థులు హర్షం వ్యక్తంచేశారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత

**తలకొండపల్లి ఆగస్టు28,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 63ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఆదివవారం నిరుపేద కుటుంబానికి చెందిన కుమ్మరి అంజయ్య ఇంటి స్లాబ్ నిర్మాణానికి కావాల్సిన మేటిరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆ నిరుపేద ఉప్పల వెంకటేష్ దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎన్నం మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, మనోహర్, బోదాసు, నరసింహ, ఒర్సు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కులు అందజేత



చెక్కు అందజేస్తున్న మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్

**తలకొండపల్లి ఆగస్టు28,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన జిన్నుకుంట్ల లావణ్య, కళ్లెపు లింగప్ప జిల్లెల మహేష్‌కు మంజూరైన సిఎం రిలీఫ్ చెక్కులను టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్ నరసింహ, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, పడకల్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, దేవుని పడకల్ టిఆర్ఎస్ నాయకులు అంజయ్య గౌడ్, జిల్లెల రమేష్, గోవింద్ జంగయ్య, జిల్లెల పెంటయ్య, వార్డు మెంబర్ పాండు దేవుని పడకల్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు స్వామి గౌడ్, జిల్లెల జంగయ్య, శ్రీను గౌడ్, చెన్నా కిష్టయ్య, పడకల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కానిస్టేబుల్ ప్రిలిమినరి పరీక్ష



అభ్యర్థి వివరాలు తెలుసుకుంటున్న ఎస్ఐ

**పెద్దేముల్, ఆగస్టు 28,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నిర్వహించిన కానిస్టేబుల్ ప్రిలిమినరి పరీక్ష ప్రశాంతంగా జరిగాయి. మొత్తము 720 మంది అభ్యర్థులగా గాను 666 మంది హాజరుకాగా 54 మంది గైరాజర్ అయ్యారు. పెద్దేముల్ మండల పరిధిలోని నాలుగు పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపారు. ప్రాథమిక పరీక్ష కేంద్రాలను తాండూరు రూరల్ సిఐ రాంబాబు సందర్శించి పరిశీలించారు.

## స్వాగతం పలకడానికి భారీగా తరలిరావాలి

**మేడ్చల్, ఆగస్టు 28. ప్రభాతవార్త :** పెద్దపల్లి జిల్లాకు వెళుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు శామీర్‌పేటలో ఘన స్వాగతం పలుకడానికి నేడు మేడ్చల్ మండల టీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లాలని ఆ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ ఓ ప్రకటనలో కోరాడు. శామీర్‌పేట కట్టమైసమ్మ వద్దకు నేడు ఉదయం 8.30 గంటలకు పార్టీ నేతలు వెళ్లి సీఎంకు స్వాగతం పలుకాలని, అందుకు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలాలని అన్నాడు.

